BHARATH SAMACHAR DIGITAL

30, మార్చి 2026, సోమవారం భారత్ సమాచార్

రాజీ మార్గమే రాజమార్గం: ఎస్పీ



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 485 ఐపీసీ/బీఎన్ఎస్ కేసులు, 527 మోటార్ వాహనాల చట్టం కేసులు సహా మొత్తం 1,188 కేసులను రాజీ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో మార్గదర్శకత్వంలో, జిల్లాలోని 86 సైబర్ నేరాల కేసుల్లో బాధితులు కోల్పోయిన రూ.27,57,454 మొత్తాన్ని తిరిగి వారికి అందజేసేలా బ్యాంకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

© 2026 Bharath Samachar